MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 324 | సోమవారం 6 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-









## మహిళా క్రికెట్ ప్రపంచ కప్ పోటీలకు

# వైజాగ్ సర్వం సిద్ధం




### మిథాలీ, కల్పనలకు ఘన సత్కారం..స్టేడియంలోని స్టాండ్ కు, గేట్ కు మహిళా క్రికెటర్ల పేర్లు

### ఐదు ప్రపంచ కప్ పోటీలు నిర్వహణ.. చరిత్ర సృష్టించనున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్

### ఆంధ్రాలో మహిళా క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి



**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధివిశాఖపట్నం : అక్టోబర్ 6**

భారత మహిళా క్రికెట్ చరిత్రలో మరో నూతన అధ్యాయానికి విశాఖపట్నం వేదిక కానున్నది ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్లో ఒకే వేదికపై ఐదు మ్యాచ్లు నిర్వహించడానికి విశాఖపట్నం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమవుతోంది ఎందుకోసం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రత్యేక చొరవతో చరిత్రలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రానుంది ఐదు ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించేందుకు సర్వాంగ సుందరంగా స్టేడియంని సిద్ధం చేస్తుంది ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి మ్యాచ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు ఆంధ్రాలో మహిళా క్రికెట్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతున్నామని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రాబోవు రోజుల్లో ఆంధ్రాలో మహిళా క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేక - మిగతా2లో







# రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.. కర్నూలులో రాష్ట్రస్థాయి జయంత్యోత్సవం తరలిరానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు



**అంకుశం ప్రతినిధిఅమరావతి : అక్టోబర్ 6**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో (07 అక్టోబర్) మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది నుంచి మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. - మిగతా2లో

## మౌలిక సదుపాయాలు కల్పించేందుకు

# ప్రభుత్వం చర్యలు

### పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

### కురుపాంలో వైద్య, గిరిజన, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

### విద్యార్థులతో స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మంత్రి

### విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో ఫోన్ లో మాట్లాడి ఆరోగ్యంపై ఆరా తీసిన మంత్రి




**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం, అక్టోబర్ 06:**

పార్వతీపురం మన్యం జిల్లాలో కురుపాం గిరిజన వసతి గృహంలో బాలికలు పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం కురుపాం గురుకుల అశ్రమ పాఠశాలను సందర్శించారు. వైద్య,గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు గల కారణాలు గిరిజన సంక్షేమ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇట వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చికిత్స పొందుతున్న బాలికలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఎందువలన వచ్చింది అనే అంశాలను నిర్ధారించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను పంపిస్తా మని చెప్పారు. ఇప్పటికే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని మంత్రికి వివరించిన వైద్యులు, బాలికలు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది - మిగతా2లో

## తిరుమలలోఅక్టోబరు 07న

# పౌర్ణమి గరుడ సేవ

**అంకుశం న్యూస్**
**తిరుపతి అక్టోబర్ 6**



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోతిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 07వ తేదిన పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.

ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

## సర్కార్‌కు

# ఊరట

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో-9 అమలుపై స్టే ఇవ్వాలని పిటిషన్‌లో గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి
- వంగ గోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం
- తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంలో గోపాల్ రెడ్డి పిటిషన్‌పై విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరణ



# మహిళా క్రికెట్ ప్రపంచ కప్ పోటీలకు వైజాగ్ సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకుంటామని రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు విశాఖపట్నంలో ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు జరుగుతున్న సందర్భంగా సానా సతీష్ బాబు అంకుశంతోమాట్లాడుతూ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 9వ తారీకు ఇండియా సౌత్ ఆఫ్రికా జట్ల మధ్య పదో తారీకు న్యూజిలాండ్ బంగ్లాదేశ్ మధ్య 12 వ తారీకు ఇండియా ఆస్ట్రేలియా జట్ల మధ్య 13వ తారీఖున సౌత్ ఆఫ్రికా బాంగ్లాదేశ్ టీముల మధ్య16వ తారీకు ఆస్ట్రేలియా బంగ్లాదేశ్ జట్ల మధ్య చివరి మ్యాచ్ అక్టోబర్ 26 ఇంగ్లాండ్ న్యూజిలాండ్ జట్ల మధ్య పోటీలు మొత్తం విశాఖపట్నం కు ఇండియా ఆస్ట్రేలియా సౌత్ ఆఫ్రికా న్యూజిలాండ్ బంగ్లాదేశ్ ఆస్ట్రేలియా ఇంగ్లాండ్ దేశాల మహిళా క్రికెటర్లు విశాఖపట్నం కి రానున్నారని ఈ పోటీలు వివిధ దేశాలు పోటీ పడుతున్నాయని మన దేశంతో పాటు మిగిలిన దేశాలు కూడా మ్యాచులు సందర్భంలో విశాఖపట్నం కు చేరుకుంటారని ప్రపంచ కప్ మహిళా క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సానా సతీష్ బాబు వివరించారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్కు ఐదు ప్రపంచ కప్ మ్యాచ్లు నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ప్రత్యేకంగా బీసీసీఐఅధ్యక్షులకు కార్యదర్శులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని సానా సతీష్ బాబు అన్నారు మొత్తం ఐదు మ్యాచ్లు విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్నామని మ్యాచ్లో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇందుకోసం జిల్లా యంత్రాంగంతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని సానా సతీష్ బాబు వివరించారు అదేవిధంగా ఈ మ్యాచ్లు సందర్భంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ మన రాష్ట్రం నుంచి భారత దేశానికి ప్రాతినిధ్యం వహించిన గుంటూరు జిల్లాకు చెందినకల్పనాకు ప్రత్యేక సత్కారం చేయనున్నట్లు సానా సతీష్ బాబు తెలిపారు ఇప్పటికే ఆంధ్రలో మహిళా క్రికెట్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఇటీవలనే ఆంధ్ర ప్రీమియర్ ఉమెన్ లీగ్ ని సైతం నిర్వహించి ప్రతిభ ఉన్న మహిళా క్రికెటర్లను గుర్తించామని వారికోసం రాబోవు రోజుల్లో ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి మహిళా క్రికెట్ ని ముందుకు తీసుకుపోతామని ఇందుకోసం పెద్ద ఎత్తున మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం తీసుకొని ముందుకు వెళ్తున్నామని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్రాలో అన్ని జిల్లాలలో ఎంతో మంది ప్రతిభ ఉన్న మహిళా క్రికెటర్లు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఇటువంటి సందర్భంలో ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు విశాఖపట్నంలో జరగడం ద్వారా ఆంధ్రాలో మహిళా క్రికెట్ అభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఇది మహిళలందరికీ స్ఫూర్తినిస్తుందని సానా సతీష్ బాబు వివరించారు ఇండియా–ఆస్ట్రేలియా మ్యాచ్‌లో మహిళా క్రికెటర్లు దిగ్గజాలు మిథాలీ రాజ్, రావి కల్పనలకు అరుదైన గౌరవం లభించనుంది. ఈ మేరకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 12న విశాఖపట్నంలోని వీడీసీఏ స్టేడియంలో జరగబోయే భారత్–ఆస్ట్రేలియా మహిళల ప్రపంచకప్ మ్యాచ్ సందర్భంగా మహిళా క్రికెట్ దిగ్గజాలు మిథాలీ రాజ్, రావి కల్పన ఘన సత్కారం చేస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు.. ఈ సందర్భంగా స్టేడియంలోని ఒక స్టాండ్‌కు మిథాలీ రాజ్ పేరు, ఒక గేటుకు రావి కల్పన పేరు ఇవ్వనున్నట్లు ఏసీఏ నిర్ణయించిందని. మహిళల క్రికెట్ అభివృద్ధికి వారి చేసిన కృషి, సాధించిన విజయాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని సానా సతీష్ బాబు అన్నారుఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ఈ చొరవను అభినందిస్తూ, “మహిళా క్రికెటర్లకు లభిస్తున్న ఈ గుర్తింపు రాష్ట్రం క్రీడల్లో సమ్మిళితత్వం, ప్రతిభకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తోంది” అని సానా సతీష్ బాబు అన్నారురాష్ట్రంలో మహిళా క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామనిక్రీడా రంగంలో సదుపాయాలు, శిక్షణ మార్గాలు, గుర్తింపు అవకాశాలను పెంపొందించడంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ సహకారంతో ముందుకు పోతున్నామని సానా సతీష్ బాబు అన్నారు ఈ దిశగా శక్తివంతమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని సంస్థ పేర్కొంది. ఆయన ఆధ్వర్యంలో మహిళా క్రికెట్ మౌలిక సదుపాయాలు, దేశీయ పోటీలు, ప్రతిభ అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం చేస్తామని సానా సతీష్ వివరించారు.. మిథాలీ రాజ్ %–% భారత మాజీ కెప్టెన్, మహిళా క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌లలో ఒకరు. ఆమె అద్భుతమైన కెరీర్ తరతరాలకు స్ఫూర్తిగా నిలిచింది. అని సానా సతీష్ బాబు గుర్తు చేశారురావి కల్పన – ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన వికెట్‌కీపర్–బ్యాటర్. రాష్ట్ర సర్క్యూట్ నుండి భారత జట్టుకు ఎదిగిన ఆమె ప్రయాణం అనేక యువ క్రికెటర్లకు ప్రేరణనిచ్చింది. అని సానా సతీష్ అన్నారు ఏసీఏ తీసుకున్న ఈ నిర్ణయం, భారత మహిళా క్రికెట్‌కు మిథాలీ రాజ్, రావి కల్పన అందించిన సేవలను మాత్రమే కాకుండా, రాబోయే తరాల యువ క్రీడాకారిణులకు పెద్ద కలలు కనాలని ప్రేరేపించే ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోనుంది. అని రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు వివరించారు విశాఖపట్నంలో జరిగే ప్రపంచ కప్ మహిళా క్రికెట్ పోటీలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా మరింత మంది మహిళా క్రికెటర్లు క్రికెట్ ఆడటానికి ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్ని వర్గాల ప్రజలు జిల్లా యంత్రాంగము ప్రభుత్వ సహకారంతో విజయవంతం చేస్తామని మీడియా మిత్రులు ప్రజలు ప్రైవేట్ స్కూల్స్ అన్ని వర్గాల ప్రజలు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కి సహకరించి ప్రపంచకప్ మహిళా క్రికెట్ పోటీలు విజయవంతం కావడానికి సహకారం అందించాలని రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు కోరారు

# లోకల్ బాడీ ఎన్నికల్లో టీ'ఢీ' పీ



**ఖమ్మం :** తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అన్ని పార్టీలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. అభ్యర్థులను బరిలో దించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రధానంగా అక్కడ అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అన్నట్టు ఉంది పరిస్థితి. అయితే ఆ మూడు పార్టీలకు ఇప్పుడు గెలుపు ముఖ్యం. అలా గెలవాలంటే గ్రౌండ్ లెవెల్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ మద్దతు అవసరం. అసలు తెలుగుదేశం పార్టీ నాయకత్వం అభిప్రాయం ఏంటి? అనేది మాత్రం తెలియడం లేదు. మొన్న ఆ మధ్యన హడావిడి చేసిన టిడిపి నాయకత్వం ఇప్పుడు వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తోంది. దీంతో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందా? లేకుంటే తప్పుకుంటుందా? లేకుంటే ఏ పార్టీకైనా మద్దతు తెలుపుతుందా? అన్నది మాత్రం తెలియడం లేదు. వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తే తప్పకుండా అది కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చినట్టే.తెలంగాణలో తెలుగుదేశం పార్టీని దారుణంగా దెబ్బతీశారు కెసిఆర్. అందుకే అక్కడ టిడిపి శ్రేణులు గులాబీ పార్టీ వైపు వెళ్లే ఛాన్స్ లేదు. అయితే ఏపీలో బిజెపితో కలిసి ఉంది తెలుగుదేశం. ఎన్డీఏ లో కీలక భాగస్వామి. అయితే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని కలుపు కెళ్లే ప్రయత్నం చేయలేదు బిజెపి. 2023 ఎన్నికల్లో సైతం జనసేనతో కలిసి వెళ్ళింది తప్ప టిడిపి తో కలిసి వెళ్లేందుకు ఇష్టపడలేదు. అందుకే బిజెపి పట్ల టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన అసహనం ఉంది. కాంగ్రెస్ పార్టీకి నేరుగా మద్దతు తెలిపే ఛాన్స్ లేదు. అందుకే ఇప్పుడు టిడిపి ప్రకటన కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి నాయకులు లేరు. కానీ క్యాడర్ మాత్రం ఉంది. ఖమ్మం( లాంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి శ్రేణులు యాక్టివ్ గానే ఉన్నారు. 2023 ఎన్నికల నాటికి చంద్రబాబు జైల్లో ఉన్నారు. అందుకే అక్కడ తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. అయితే అప్పట్లో టిడిపి వ్యూహాత్మక మౌనం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి వరంగా మారింది. కాంగ్రెస్ విషయంలో టిడిపి శ్రేణులకు భిన్న వైఖరి ఉన్న.. రేవంత్ రూపంలో చంద్రబాబును చూసుకుంటారు అక్కడి టిడిపి క్యాడర్. అందుకే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ పరోక్ష సహకారం అందించినట్టే. పోటీ చేయకపోవడంతో టీడీపీ శ్రేణులు కాంగ్రెస్ వైపు టర్న్ అయ్యాయి. అయితే మొన్న ఆ మధ్యన తెలంగాణలో టిడిపి భవన్ కు వచ్చారు నారా లోకేష్. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం అంటూ పిలుపునిచ్చారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా టిడిపి నాయకత్వం నుంచి కదలిక లేదు. అందుకే టిడిపి ప్రకటన కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు ఆశగా ఎదురుచూస్తున్నాయి. మరి టిడిపి హై కమాండ్ ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో చూడాలి.

## జగ్గారెడ్డి స్ట్రాంగ్ డెసిషన్ వెనుక...



**మెదక్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించి సంచలనానికి తెరతీశారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెస్ దే అధికారం అని ప్రకటిస్తున్న సమయంలో జగ్గారెడ్డి తాత్కాలిక రాజకీయ బ్రేక్ ఎందుకన్నది ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికల్లో అధికారం దక్కదని జగ్గారెడ్డి భావిస్తున్నారా? లేక తాను పోటీ చేస్తే సంగారెడ్డి నుంచి గెలిచే అవకాశం ఉండదని ఆయనకు ఏమైనా నివేదికలు అందాయా? అన్న విషయాలు బయటకు చెప్పకపోయినా తాను పదేళ్ల పాటు పోటీకి దూరంగా ఉంటానని జగ్గారెడ్డి చెప్పడం నియోజకవర్గంలోనే కాకుండా పార్టీలో కూడా హాట్ టాపిక్ గా మారింది. తూర్పు జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ఇప్పటికి మూడు సార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి గెలిచారు. తొలిసారి 2004లో నాటి టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన జగ్గారెడ్డి ఆ ఎన్నికల్లో గెలిచారు. తర్వాత టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారారు. పార్టీ మారినప్పటికీ 2009 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జగ్గారెడ్డి విజయం సాధించారు. అయితే తర్వాత 2014 ఎన్నికల్లో మాత్రం రాష్ట్ర విభజన జరిగిన వెంటనే జరిగిన ఎన్నికల్లో సంగారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2018 ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి విజయం సాధించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో మాత్రం జగ్గారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు ఏ పదవి దక్కలేదు. . అందుకే ఈసారి జగ్గారెడ్డి మనసు మార్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తన సతీమణి నిర్మల బరిలో ఉంటారని చెప్పారు. పదేళ్ల పాటు తాను పోటీకి దూరంగా ఉంటానని ఆయన కార్యకర్తలకే తెలిపారు. ఒకవేళ తాను పోటీ చేసి మరోసారి ఓటమి పాలయితే ఏ పదవి లేకుండా ఉండాల్సి వస్తుందనా? లేక కొత్త వారికి అవకాశం ఇచ్చినట్లవుతుందనా? అన్నది మాత్రం అర్థం కాకుండా ఉంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవచ్చన్న అంచనాకు ఆయన వచ్చారా? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అయితే పదేళ్ల గ్యాప్ తీసుకుని తిరిగి పోటీ చేస్తామనడం ఏరకమైన వ్యూహమన్నది క్యాడర్ కు కూడా అర్థం కాకుండా ఉంది. అయితే తన సతీమణి పోటీలో ఉంటుందని చెప్పడంతో కార్యకర్తలకు ఆయన టచ్ లోనే ఉంటూ పార్టీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మొత్తం మీద జగ్గుభాయ్ నిర్ణయం వెనక మతలబు ఏమిటన్నది ఎవరికి అంతుపట్టని విధంగా ఉంది.

## మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. అనంతరం పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న వైద్యంపై వైద్యులతో మాట్లాడారు, నీటి కాలుష్యం కారణంగా పచ్చకామెర్లు వ్యాధి అవకాశం అందని వైద్యులు తెలిపారు.నీటీలో బిలురుబిన్ శాతం ఎక్కువ ఉండటం వలనే ఈ పరిస్థితి ఉండవచ్చునని తెలిపారు. ఎక్కడ ఎక్కువగా కేసులు వస్తున్నాయో గుర్తించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని మంత్రి అన్నారు. విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో ఫోన్ లో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్యం, వారికి అందుతున్న వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన మంత్రి. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది చెప్పారు. కురుపాం శాసనసభ్యురాలు జగదీశ్వరి, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

-మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది కూడా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయిస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. అక్టోబర్ ఏడో తేదీన మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయింతిని నిర్వహించనున్నామన్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంత్యోత్సవాన్ని చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్ సహా పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని యువగళం పాదయాత్రలో మంత్రి లోకేశ్‌కు అప్పట్లో భారీ సంఖ్యలో వినతులు అందాయన్నారు. ఈ నేపథ్యంలో బీసీల ఆత్మగౌరవానికి ప్రాముఖ్యతనిస్తూ, ఇచ్చిన హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించాలని నిర్ణయం తీసుకుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## సర్కార్‌కు సుప్రీంకోర్టులో ఊరట



**ఢిల్లీ:** తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సవాల్ చేస్తూ వంగ గోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా హైకోర్టుకు వెళ్లి తేల్చుకోవాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం.. పిటిషనర్‌కు సూచించింది. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంలో గోపాల్ రెడ్డి పిటిషన్‌పై విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించిందన్న పిటిషనర్ తరఫు లాయర్ వివరణ ఇచ్చారు. అనంతరం, ధర్మాసనం రిజర్వేషన్లపై హైకోర్టులో స్టే నిరాకరిస్తే ఇక్కడికి వస్తారా? అని ప్రశ్నించింది. ఈ క్రమంలో హైకోర్టుకే వెళ్లాలని ఆదేశించింది. దీంతో, పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టు చెప్పడంతో తన పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు పిటిషనర్ తరఫు న్యాయవాది అంగీకరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. అంతకుముందు.. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో–9 అమలుపై స్టే ఇవ్వాలని పిటిషన్‌లో గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయని పిటిషన్‌లో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఇతర రిజర్వేషన్లు అన్నీ కలిపి కూడా 50 శాతం రిజర్వేషన్ దాటవద్దని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ప్రస్తావించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన సీలింగ్‌ను ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఎస్సీలకు15 శాతం రిజర్వేషన్, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ 42 శాతంతో కలుపుకుంటే మొత్తం రిజర్వేషన్లు 67 శాతం అవుతున్నదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జీవో 9ను తక్షణమే రద్దుచేయాలని కోరారు. ఇది ముమ్మాటికీ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285కు విరుద్ధమని పిటిషన్‌లో తెలిపారు.

## భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలి..



**హైదరాబాద్:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణపై అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. గత 30–40 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖ తరపున వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూముల వివరాలు, వినియోగం, ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత పలు ప్రాజెక్టుల్లో మార్పులు, రద్దులు జరిగిన నేపథ్యంలో వాటి లెక్కలు చూపాలని ఆయన పేర్కొన్నారు. అటవీ శాఖకు రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమి, అలాగే అటవీ శాఖ రెవెన్యూ శాఖకు ఇచ్చిన భూములపై వివరాలను రెండు శాఖలు కలిసి నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయింపును వేగవంతం చేయాలని తెలిపారు. కేశవపురం త్రాగునీటి పథకం కోసం గతంలో కేటాయించిన 1030 ఎకరాల భూమి ప్రాజెక్ట్ రద్దు చేశారని గుర్తు చేశారు. ఆ భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు బదిలీ చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి, అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్, మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి





- తుమ్మల గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పరిటాల శ్రీరామ్
- తుమ్మలలో రైతు సేవా కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభం
- 4500 అయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను నిర్మిస్తాం.. మంత్రి సత్య కుమార్

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 6:** మారుమూల గ్రామాలకు కూడా మెరుగైన వైద్యం అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తుమ్మల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా ధర్మవరం మండలంలోని తుమ్మల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. అలాగే సూపర్ జీఎస్టీ సేవింగ్స్ కార్యక్రమంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నిర్వహించిన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తుమ్మల గ్రామంలో రైతు సేవా కేంద్రం. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లగానే.. వాటిని త్వరితగతిన పూర్తి చేసి ఇవాళ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల డబ్బును దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకునే విధంగా భవనాలను నిర్మించారన్నారు. మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందించే విధంగా ఇలాంటి హెల్త్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండు, మూడు గ్రామాలకు ఒకచోట హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజల వద్దకు వైద్యం తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. సంక్షేమ పథకాలు గతంలో ఎప్పుడు లేని విధంగా అమలు చేస్తున్నారని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తనవంతుగా అందించే సాయమే ఈ సంక్షేమ పథకాలు అన్నారు. సూపర్ సిక్స్ అయినా ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం అయినా వారు ఆర్థికంగా బలపడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. రాబోయే రోజుల్లో కొత్తగా పింఛన్లు, ఇళ్లు మంజూరు చేస్తారని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో వైసీపీ నాయకులు తమ భూములకు ధరలు పెంచుకున్నారన్నారు. ఇలాంటి వాటిని ప్రక్షాళన చేసి త్వరలోనే ఇంటి నిర్మాణాలు చేపడతారని.. అర్హులైన వారికి ఇళ్లు మంజూరవుతాయని శ్రీరామ్ అన్నారు. మరోవైపు మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేశారన్నారు.

## ప్రజాదరణ ఉన్న వైయస్ఆర్‌సీపీ కే భవిష్యత్తు-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 06:** ప్రజాదరణతో ఉత్తేజంగా ముందుకు సాగుతున్నది వైయస్ఆర్‌సీపీ అని, రాబోయే కాలమంతా మనదేనని అనపర్తి మాజీ డాక్టర్ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కోరుకొండ మండలం బూరుగుపూడిలో పార్టీ యువ నాయకుడు, వ్యవసాయ సలహా మండలి జిల్లా మాజీ సభ్యుడు కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారా యణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ వల్ల ఓడినా ప్రజలకు అండగా ఉన్న పార్టీ వైయస్ఆర్‌సీపీ అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో సేవలందించిన జక్కంపూడి రాజా ఓటమి కూడా ఆ తరహాలోనే జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం పేరిట కార్పొరేటు సంస్థలకు ధారాదత్తం చేసేందుకు కూటమి సర్కారు కుట్ర చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో యువజన విభాగం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకి చ్చిన హామీలను అమలు జరపడంలో విఫలమయ్యిందన్నారు. రోజూ హైదరాబాద్- గన్నవరానికి విమాన మార్గంలో విచ్చలవిడిగా చేస్తున్న ప్రయాణాలకు ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేస్తోందన్నారు. రాజానగరాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత తన అన్న రాజాకు దక్కిందన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు కంటే వినయ్ తేజ నాయకులు జక్కంపూడి గణేష్, ఉప్పులూరి సత్యనారాయణచౌదరి, నక్కా నగేష్ తదితరులను సత్కరించారు. రాజా ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మేడపాటి షర్మిలారెడ్డి, అడబాల చినబాబు, నక్కా రాంబాబు,హారీఫ్, రాజా రమాదేవి తదితరులు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

- ప్రతి ఇంటిపై సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో విద్యుత్ ఆదా





- నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి అక్టోబర్ 06:** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు గ్రామంలో సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎకరా స్థలంలో రూ.4 కోట్ల వ్యయంతో 33 / 11 నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా అందిస్తామని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.నియోజకవర్గంలో ఎక్కడ లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా రైతుల సంక్షేమం కోసం అనేక విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యుత్తును ఆదా చేయాలని దీనివల్ల రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటిపైన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తామని పేర్కొన్నారు. వెంగళమ్మ చెరువు గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో ఇక్కడ విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సుమారు 5000 కనెక్షన్లు , రెండువేల రైతుల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయనీ తెలిపారు. ఈ లోవోల్టేజి సమస్యను పరిష్కరించడానికి ఈ నూతన సబ్ స్టేషన్ మంజూరు చేశామని తెలిపారు. ట్రాన్స్ కో ఎస్ ఈ సంపత్ కుమార్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంలో విద్యుత్ శాఖ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. .ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ శివరాం డి ఈ కన్స్ట్రక్షన్ శ్రీధర్, ఈఓఆర్డి ఇందిరా ఏవో శ్రీవాణి,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు విజయ కుమార్ ,శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ,ఆదినారాయణ రెడ్డి ,బొమ్మయ్య , కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు సీజేఐ పై దాడి పిరికిపందల చర్య :సాకేనరేష్



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 6:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఒక మనువాది దాడి చేయడం పిరికిపందల చర్య అని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ తీవ్రంగా ఖండించాడు, సుప్రీం కోర్టు సీజేఐ పై దాడి చేయడం అంటే ఈ దేశ రాజ్యాంగంపైన దాడి చేయడమే అని, సుప్రీం కోర్టు ప్రజాస్వామ్యనికి ప్రాణం, న్యాయం కోరిన ప్రతిపౌరుడు చివరి ఆశ్రయం మన హక్కులు స్వేచ్ఛ న్యాయవ్యవస్థలపైన ఉన్న విశ్వాసాన్ని నిలుస్తాయని అటువంటి మహోత్తరమైన సంస్థకు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ గవాయ్ పై దాడి వ్యక్తిపై దాడి కాదు భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం పై దాడి అని ఇలాంటి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీఆర్పీఎస్ డిమాండ్ చేస్తోంది.

## టీడీపీ యువ నేత పరిటాల శ్రీరామ్ ను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 6:** ధర్మవరం మండలం తుమ్మల గ్రామంలో జరిగిన సదస్సు లో పాల్గొన్న టీడీపీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ ను పలువురు అభిమానులు, గ్రామస్తులు పరిటాల శ్రీ రామ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ రామ్ వారిని అందరినీ ప్రేమ పూర్వకముగా పలకరించి మాట్లాడారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) 100 సంవత్సరాల శతాబ్ది "విజయదశమి ఉత్సవము" కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 06:** కుతుకులూరు ఉపమండల రామవరంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ RSS) 100 సంవత్సరాల శతాబ్ది "విజయదశమి ఉత్సవము" కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో సంఘ్ ప్రముఖ్ లు, రామవరం, కుతుకులూరు సంఘ్ సేవక్ లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి

- పోలీస్ కార్యక్రమానికి 88 పిటీషన్లు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 6:**జిల్లావ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు చట్ట పరిధిలో అంశాలను వెంటనే పరిష్కారం చూపాలని పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు (సోమవారం) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు.ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేసిన పిటీషనర్లుఎస్పీ జగదీష్ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, చట్టపరిదిలో "సత్వర న్యాయం అందించాలి – ఆలస్యం చేయరాదు" అని ఆదేశించారు.చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని జిల్లా ఎస్పీ జగదీష్ పోలీసులకు సూచించారుజిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు PGRS కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టమోటా రైతులకు అండగా ఉంటాం

- రైతులు ఆందోళన చెందొద్దని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు



**అంకుశం ప్రతినిధి అమరావతి, అక్టోబర్ 6:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టమోటా ధరలపై రైతులకు భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తినపుడు, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం రాప్తాడు మార్కెట్‌లో టమోటా ధరలు గరిష్టం రూ.18, కనిష్టం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయి. 30-40 మెట్రిక్ టన్నుల సరుకు పత్తికొండ మార్కెట్‌కు వస్తుందని, దసరా సెలవుల కారణంగా 10 టన్నులు అదనంగా చేరినట్లు, రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించబడినట్లు మంత్రి వివరించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని, ఈ రోజు పత్తికొండ మార్కెట్ నుంచి 10 మెట్రిక్ టన్నులు చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కు, 15 మెట్రిక్ టన్నులు రైతు బజార్లకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు సరుకు వర్షాల కారణంగా తగ్గిన నేపథ్యంలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల టమాటా అమ్మకాలు మందగించాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రస్తుతం టమాటాలకు ట్రెండింగ్ ధర బట్టి రైతులకు మంచి ధర లభిస్తోంది. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

- ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి........సుప్రీం కోర్ట్



ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది

## ప్రజా ప్రయోజనం కోసమే కూటమి ప్రభుత్వం

- టీడీపీ నాయకులు సందా రాఘవ



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 6:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తోందని కొత్త పేట టీడీపీ నాయకులు సందా రాఘవ పేర్కొన్నారు.అటువంటి ప్రభుత్వం సేవలను అభినందించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన విజన్ తో అభివృద్ధి పదం లో ఉందన్నారు. ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాఖ మంత్రి వై. సత్య కుమార్, యాదవ్, టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి పరిటాల శ్రీ రామ్, జనసేన నాయకులు చిలకం మధు సూ దన రెడ్డి లకు ఆయన అభినందనలు తెలియజేసారు. అందరికీ సంతోషం కలిగించిన ఉచిత మహిళా బస్సు పథకం, యన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు, చేనేత లకు నేతన్న నేస్తం మరియూ జి ఎస్ టి మినహాయింపు డి ఎస్ సి నిర్వహించి యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వాహన మిత్ర పథకం కింద ఆటో డ్రైవర్లకు ఏటా రూ 15,000 అందించడం కూటమి ప్రభుత్వం చేసిన ప్రగతి కార్యక్రమం అన్నారు.

# పల్లె రఘునాథ్ రెడ్డి బావ మాజీ వీఆర్వో రాజశేఖర్ రెడ్డి మృతి

- నల్లచెరువులో అంత్యక్రియలకు మాజీ మంత్రి పల్లె కుటుంబ సభ్యులు హాజరు
- ధైర్యంగా ఉండండి అండగా ఉంటాం
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి,పల్లె రామకృష్ణారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి: అక్టోబర్06:** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వయాన బావ మాజీ వీఆర్వో రాజశేఖర్ రెడ్డి ఆదివారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పల్లె కుటుంబ సభ్యులు అనంతపురం నుంచి నల్లచెరువులో జరిగే అంత్యక్రియలకు పల్లె కుటుంబ సభ్యులు సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, డిగ్రీ కళాశాలల గెజిటెడ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె చంద్రశేఖర్ రెడ్డి,రిటైర్డ్ ఆర్ ఐ ఓ పల్లె రామకృష్ణా రెడ్డి మరియు పల్లె కుటుంబ సభ్యులు,బంధువులు బ్రహ్మానందరెడ్డి, శరత్ చంద్రారెడ్డి ఆర్డిటి ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి హాజరయ్యారు. పల్లె రఘునాథ్ రెడ్డి పల్లె చంద్రశేఖర్ రెడ్డి ,పల్లె రామకృష్ణారెడ్డికి మృతుడు భార్య పద్మావతి స్వయాన చెల్లెలు. మాజీ విఆర్వో కనిమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వయాన బావ కావడంతో పల్లె కుటుంబ సభ్యులు నల్లచెరువు లో నివాసం ఉన్న బావ రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియలకు విచ్చేశారు. ముందుగా మృతి చెందిన రాజశేఖర్ రెడ్డి భౌతికాయానికి పల్లె కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. వీఆర్వో రాజశేఖర్ రెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కనిమిరెడ్డి కుటుంబ సభ్యులు పద్మావతి, ప్రకాష్ రెడ్డి కుమార్తె హైమావతి,అల్లుడు బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు ,సర్పంచులు ,మాజీ ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పల్లె అభిమానులు,బంధువులు ,మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

- జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ...
- పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి 375 అర్జీల స్వీకరణ



**అనంతపురం అక్టోబర్ 6:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో నిర్వహించిన ప్రజలనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా జాయింట్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవన్ లోనిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వివిధసమస్యలపై ప్రజలు అందజేసిన 375 అర్జీలను జిల్లా జాయింట్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా డిప్యూటీ కలెక్టర్లు రామకృష్ణారెడ్డి ,ఆనంద్, తిప్పే నాయక్, శ్రీనివాసులు, మల్లికార్జున, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా జిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(%గా+=గా%)లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారుల పైవిశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం

- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి , అక్టోబర్, 6 :** నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం, అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి ఎస్డిసి రామసుబ్బయ్య, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. కార్యక్రమంలో మొత్తం 205 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి.



అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 6: బ్రిటిష్ సైన్యంతో విరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్నను పూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేరంగుల అంజి, మంజుల నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని సిరికల్చర్ ఆఫీసర్ దగ్గర గల వడ్డే ఓపన్న 179వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు. మాట్లాడుతూ తొలి స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశం నుంచి బ్రిటిష్ పాలకులను తరిమి వేయడానికి దాదాపుగా వందల సంఖ్యలో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారుఅని తెలిపారు. బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి 39 సంవత్సరాల వయసులోనే స్వతంత్రం కోసం అమరుడైన వడ్డే ఓబన్న పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గ విషయమని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని వారు కొనియాడారు. బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడే ఓబన్న జీవితం ఆదర్శనీయమని తెలుపుతూ స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో మల్లెల దివాకర్.మల్లెల నారాయణస్వామి. వల్లెపు సుధాకర్, దేరంగుల సూర్యనారాయణ, కుంచపు శేషు. తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో మీరు చేసిన సేవ ఎప్పటికీ గుర్తుంటుంది

- అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 6:** పోలీస్ శాఖలో మీరు చేసిన సేవలు పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని మీకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని రిటైర్డ్ అయిన పోలీస్ అధికారులను ఉద్దేశించి అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు. సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలు, మహిళా ఏఎస్సైలకు ఆత్మీయ ఘన వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా స్పెషల్ బ్రాంచి ఎస్సై లోకనాథచౌదరి, ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ రాజు, అనంతపురం రూరల్ మహిళా ఏఎస్సై వరలక్ష్మిలు పదవీ విరమణ పొందారుఈ ముగ్గురిని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడారు. మీరు ఇంత నిబద్ధతగా సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో విధులు నిర్వర్తించారు అంటే దాని వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారన్నారుఇతర ప్రభుత్వ శాఖల కంటే పోలీస్ శాఖలో పదవీవిరమణ అనేది ప్రత్యేకం. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు. ఎంతో నిబద్దత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని... ఏ అవసరమున్నా పోలీసుశాఖ తోడుగా ఉంటుందన్నారుశేషజీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించి కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవితం గడపాలని ఆకాంక్షించారుఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి రవిరాంనాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, సరోజ మరియు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలో వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించడం శుభపరిణామం



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 6:** మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శ్రీ వినాయక స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడం శుభ పరిణామమని డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ భ్రమరాంబికా దేవి అన్నారు. డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో పురోహితుడు వాసుదేవరావు వేదమంత్రోచ్చారణల మధ్య సోమవారం వినాయకుని విగ్రహానికి సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ముఖ్య అతిథి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ భ్రమరాంబిక దేవి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వ్యాధిగ్రస్తులు డాక్టర్ కు చూపిస్తే ఉపశమనం కలిగి సగం వ్యాధి తగ్గుతుందనే నానుడి ఉందని, తదుపరి దేవుని మీద భారం వేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చి వెళ్లే ప్రజలు వినాయకునికి మొక్కులు తీర్చుకుని వెళ్లేందుకు డాక్టర్ శివకృష్ణ చొరవ తీసుకొని విగ్రహం పెట్టించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమేజెస్ డాక్టర్ యుగంధర్, డి.పి.ఎమ్.ఓ శ్రీనివాసరెడ్డి తహశీల్దార్ పి. విజయకుమారి, ఎంపీడీఓ బి. విజయలక్ష్మి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ని కలిసిన జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 6:** రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ జిల్లా పర్యటన సందర్భంగా అనంతపురం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికిన జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

## పోలీస్ శాఖ అండగా ఉంటుంది

- ఇటీవల మృతి చెందిన ముగ్గురు హొంగార్డు కుటుంబాలకు ఇటీవల పదవీ విరమణ పొందిన ఇద్దరు హొంగార్డులకు మొత్తం రూ. 1126060/- ల ఆర్థిక సాయం అందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అక్టోబర్ 6 :**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హొంగార్డు కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారుఒకరోజు శ్యాలరీ అందజేసి ఈ ఆర్థిక సాయానికి చేయూతనిచ్చిన జిల్లా హొంగార్డులను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్ఈ ఏడాది జూన్ 5 వ తేదీన అనారోగ్య కారణాలతో చనిపోయిన లక్ష్మిరెడ్డి భార్య కళావతికి రూ.19880/-ఈ ఏడాది జూన్ 13 వ తేదీ చనిపోయిన నరసింహుల భార్య వరలక్ష్మికి రూ.5,11,200/-ఈ ఏడాది జూన్ 2 వ తేదీ మృతి చెందిన తిరుపాల్ నాయక్ శాంతమ్మకు రూ.31800/-ఈ ఏడాది జూన్ లో రిటైర్డ్ అయిన నూర్ మహమ్మద్ కు రూ. 509780/-ఈ ఏడాది మే నెలలో రిటైర్డ్ అయిన క్రిష్ణవేణికి రూ 53400/- విలువ చేసే చెక్కులు ఎస్పీ జగదీష్ అందజేశారుఈకార్యక్రమంలో ఆర్ ఎస్ ఐ జాఫర్ , తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



**రాప్తాడు, అంకుశం న్యూస్, అక్టోబర్ 6:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఏపీఎన్జీజీఓ అనంతపురం నగర కార్యదర్శి పి.శ్రీధర్ బాబు అన్నారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏపీ ఎన్జీజీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఎన్నో సమస్యలున్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వంతో సామరస్య పూర్వక సంబంధాలు నెలకొల్పుతామన్నారు. అపరిష్కృత సమస్యలు త్వరలో పరిష్కారమయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ, సి.హెచ్.ఓ శివప్రసాద్ సూపర్వైజర్లు అరుణ, నరసింహారావు, ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, సచివాలయ ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది దాదాపు 30 మంది వరకు సభ్యత్వ నమోదు చేయించుకున్నారు.

## అలరించిన చిన్నారుల నాట్యం..







**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 6:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో శిల్పారామం లో జరిగిన స్వచ్ఛ అవార్డ్స్ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ రామలాలిత్యా వారి శిష్య బృందం చే ంద్ర స్వర్ణాంధ్ర నృత్య రూపకం నాట్యం అందరిని అలరాలించింది. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, కలెక్టర్ శ్యాం ప్రసాద్ లు నాట్యం చేసిన విద్యార్థినీలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ సందేశాన్ని కూచిపూడి సైదిలో నటించి సమాజానికి సందేశం అందించినందుకు వారు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటికే శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్య వారు జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మంచి గుర్తింపు పొందడం పట్ల వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటివారు జిల్లాకే గర్వకారణం అని తెలిపారు.